# ఆకట్టుకున్న సాహితీ సదస్సు

**గాంధీనగర్, సాంబమూర్తినగర్:** కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో ఆదివారం 'నా దృష్టిలో' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ కవి, విమర్శకుడు, కథా రచయిత జి.వెంకట కృష్ణ ప్రసిద్ధ కవి, నవలా రచయిత కాశీభట్ల వేణుగోపాల్ జీవితం, రచనలను విశదీకరిస్తూ ఆకట్టుకునే ప్రసంగం చేశారు. సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యుడు, కార్యక్రమం నిర్వాహకుడైన ప్రసేన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కథా రచయితలు డా.కాళ్లకూరి శైలజ, అద్దేపల్లి ప్రభు తదితర ప్రముఖ సాహితీవేత్తలు తమ అభిప్రాయాలు పంచుకున్నారు.